# పత్రికా ప్రకటన

## వీఎంఆర్డీఏ కార్యలయం లో నిపుణుల కమిటీ సమావేశం

## జిల్లా సమగ్ర సమాచారాన్ని వివరించిన కలెక్టర్

వీఎంఆర్డీఏ, నవంబర్ 4: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పై జి.ఎన్. రావు అధ్యక్షతన 7 గురు సభ్యులతో నియమించిన నిపుణుల కమిటీ సోమవారం వీఎంఆర్డీఏ కార్యలయం లో సమావేశం నిర్వహించారు. ఆదివారం విశాఖ సిటి లో పలు ప్రాంతాలను సందర్శించిన కమిటీ సభ్యులు సోమవారం పలు శాఖల అధికారులతో సమావేశమై విశాఖపట్నం సమగ్ర సమాచారాన్ని సేకరించింది. పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ విశాఖ సమగ్ర సమాచారాన్ని కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లా భౌగోళిక, శీతోష్ణస్థితి, జనాభా, ఆర్థిక, పారిశ్రామిక అంశాలతో పాటు వర్షపాతం, రెసిడెన్షియల్, కమర్షియల్ కు భూ వినియోగం, ఫ్లాన్డ్ ఏరియా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, నీటి, విద్యుత్ సరఫరా, మట్టి రకాలు, పరిశ్రమలు, రహదారులు, రైల్వే, విమాన సర్వీసులు, ప్రతిపాదిత మెట్రో రైల్, ప్రస్తుతం జరుగుతున్న ప్రొజెక్టులు, భవిష్యత్ లో చేపట్టబోయే ప్రొజెక్టుల గురించి క్షుణ్ణంగా వివరించారు. జీవీఎంసీ కమిషనర్ సృజన స్మార్ట్ సిటి ప్రాజెక్టు గురించి వివరించారు. 620 చ.కి.మీ ల పరిధిలో 2 వేల కోట్ల రూపాయలతో విశాఖ సిటి అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేశామని వివరించారు. అభివృద్ధికి గల అవకాశాలను, అవరోధాలను వివరించారు. వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు వీఎంఆర్డీఏ పరిధి లో చేపట్టనున్న ప్రొజెక్టుల గురించి వివరించారు. మాస్టర్ ప్లాన్, భూ వనరులు, ఐ.టి హబ్, హెల్త్ జోన్, ఇన్వెస్టర్స్ జోన్, టౌన్షిప్ అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ఐ.టి.డి.ఏ పి.ఓ బాలాజి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న కార్యక్రమాలను, అవసరమగు వనరుల గురించి వివరించారు. కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్.కె. మీనా మాట్లాడుతూ విశాఖపట్నం శాంతి భద్రతల విషయం లో ప్రశాంతమైన నగరమని తెలుపుతూ, పోలీసు శాఖ చేపడుతున్న అనేక చర్యల వలన సైబర్ క్రైమ్, ఇతర నేరాల సంఖ్య తగ్గుతున్నదని అన్నారు.

కమిటీ ఛైర్మన్ జి.ఎన్.రావు మాట్లాడుతూ విశాఖపట్నం నగర ప్రాంతం లో చాలా భూమి అందుబాటు లో ఉందని, దానిని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని

అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 5 యేళ్ళ లో వీఎంఆర్డీఏ అభ్భివృద్ధి చేసిన భూ వివరాలను అడిగారు. కలెక్టర్ స్పందిస్తూ అభివృద్ధికి అనువుగా వుండే భూమిని గుర్తించడం జరుగుతోందని, త్వరలోనే వీఎంఆర్డీఏ కు ఆ భూముని అభివృద్ధి కోసం అందజేస్తామని అన్నారు.

**కమిటీ సభ్యులను సన్మానించిన ఛైర్మన్ ద్రోణం రాజు**: సమావేశానంతరం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు ను కలిశారు. అనంతరం ఛైర్మన్ కలెక్టర్ వినయ్ చంద్, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్ల తో కలసి కమిటీ సభ్యులను దుశ్శాలువలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎల్.శివశంకర్, సహాయ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా రిజిస్ట్రార్ మన్మధ రావు, అటవీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వ్యవసాయ, పశు సంవర్ధక, పరిశ్రమలు, ఇతర శాఖల అధికారులు హాజరైనారు.

జారీ: పి.ఆర్.ఓ, వీఎంఆర్డీఏ